# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

## తెలంగాణ జిల్లాలు

బుధవారం 08, జనవరి 2025 పేజీలు: 04




## ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో

# ఎమ్మెల్యే సమీక్ష

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు జనవరి07

పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అధికారులతో కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఈ సందర్భంగా ప్యాకేజ్-6 కింద ఉన్న పాలకుర్తి రిజర్వాయర్ చెన్నూరు రిజర్వాయర్ పనుల పురోగతిపై చర్చించారు. అలాగే, పాలకుర్తి నియోజకవర్గం వ్యాప్తంగా సాగునీటి పరిస్థితి, పంటల సాగునీరు అందుబాటుపై అధికారులను ప్రశ్నించారు. పాలకుర్తి రిజర్వాయర్ చెన్నూరు రిజర్వాయర్ నిర్మాణం, నిర్వహణ, నీటి నిల్వ సామర్థ్యంపై సమగ్రంగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. రిజర్వాయర్ల పనులు పూర్తికాకపోవడంపై మిగతా 2లో..





# టిమ్స్ ఆస్పత్రి పనులు పరిశీలన

- హాస్పిటల్ ప్రారంభమైతే నాలుగు జిల్లాల ప్రజలకు మెరుగైన వైద్యం
- ఎమ్మెల్యే శ్రీ గణేష్‌తో కలిసి హాస్పిటల్ పనులు పరిశీలించిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ 07:

సికింద్రాబాద్ కంటోన్మెంట్ అల్వాల్‌లో నిర్మిస్తున్న టిమ్స్ హాస్పిటల్ ని రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పరిశీలించారు. నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఈ టిమ్స్ హాస్పిటల్ ఆగస్టు చివరికల్లా పూర్తి చేసి సెప్టెంబర్‌లో ప్రారంభోత్సవం చేస్తామని మంత్రి చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో కోడ్ కారణంగా కొంత ఆలస్యమైందని కానీ ఇప్పుడు పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి చెప్పారు. ఇప్పటికే 80 శాతం పనులు పూర్తయ్యాయని మిగతా పనులు కూడా వేగంగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్ ను మంత్రి ఆదేశించారు. నిర్మాణ పనులను స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్ మిగతా 2లో..

## లక్ష డప్పులు, వెయ్యి గొంతుకల సభను

# జయప్రదం చేద్దాం

- మాదిగలు ఐక్యతతో ఎస్సీ వర్గీకరణ సాధనకు ముందుకు రావాలి
- ఓ మాదిగ ఇంట్లో ఉన్న డప్పుతో కదలి బయటికిరా: ఏపూరి సోమన్న, ఎన్.వై అశోక్



ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జనవరి 07:

వచ్చేనెల ఫిబ్రవరి 7న నిర్వహించే లక్షడప్పులు వేయి గొంతులు కార్యక్రమానికి లక్షలాదిగా మాదిగ, మాదిగ ఉపకు లాలు తరలి రావాలని వక్తలు పిలుపునిచ్చారు. మాదిగల హక్కుల అభివృద్ధి ఐక్యత జేఏసీ సనత్ నగర్ నియోజకవర్గం అధ్వర్యంలో బన్సీలాల్ పేట్ డివిజన్ పరిధిలోని బోలక్పూర్ ఎవర్ గ్రీన్ ఫ్రెండ్స్ అసోసియేషన్ కమ్యూనిటీహాల్లో అసోసియేషన్ సభ్యుల సారథ్యంలో సన్నాహాక సమావేశం తో పాటు జేఏసీ ఆత్మీయ కలయిక సమావేశం ఘనంగా నిర్వహించారు. స్థానిక నాయకులు ఏసూరి మహేష్, పుల్లూరి మహేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రముఖ గాయకులు ఏపూరి సోమన్న, ఎమ్మార్పీఎస్ కళామండలి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వై అశోక్, ఎమ్మార్పీఎస్ సనత్నగర్ ఇన్చార్జీ నర్సింహ, కే.ఎం క్రిష్ణ, రాగటి సత్యం, డాక్టర్ శివకుమార్ లాల్, ఎస్.ఆర్ మల్లేష్, ఎస్.రాజు, తదితరులు మాట్లాడారు. ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్ వర్గీకరణ ద్వారా దళితుల్లోని 59 కులాలకు న్యాయం జరుగుతుందన్నారు. మిగతా 2లో..





# ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

(మొదటిపేజీ తరువాయి..)

అధికారులను ప్రశ్నించారు. వీటిని నిర్దేశిత గడువులోపు పూర్తి చేసి, సాగునీటి అవసరాలను తీర్చాలని ఆదేశించారు. నియోజకవర్గంలోని ప్రధాన పంటల సాగునీటి సమస్యలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు సాగునీరు నిరంతరంగా అందించేందుకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఎక్కడైనా నీటి లీకేజీలు, కుడిసెనుగుల సమస్యలు ఉంటే వాటిని తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఎక్కడైనా పనుల ప్రగతిలో ఆటంకాలు ఉంటే వాటి పరిష్కారానికి అవసరమైన ఎస్టిమేషన్లు సిద్ధం చేసి, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నిధుల కేటాయింపు కోసం తగిన ప్రయత్నాలు చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామస్థులు, రైతులు ఎదుర్కొంటున్న నీటి సమస్యలను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించి, వాటికి తక్షణ పరిష్కారం చూపాలని సూచించారు. నీటి పంపిణీ వ్యవస్థను మెరుగుపరిచి రైతులకు ఆర్థిక భరోసా కల్పించడంలో ప్రభుత్వం దృష్టి సారిస్తుందని తెలిపారు. సాగునీరు మాత్రమే రైతుల ఆర్థిక స్థిరత్వానికి బలమైన ఆధారమని ఆమె వివరించారు. ప్రతి ఒక్కరికి నీటి హక్కు అందేలా, పథకాలు సమర్థవంతంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. సాగునీటి ప్రాజెక్టుల పనులు ఆలస్యం కాకుండా, సకాలంలో పూర్తిచేయడమే లక్ష్యంగా పని చేయాలని అధికారులను ఉద్బోధించారు. ప్రాజెక్టుల పూర్తి స్థాయి అమలు ద్వారా సాగునీటి లబ్ధిదారులు ఎక్కువమందికి చేరేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. రిజర్వాయర్లలో నీటి నిల్వ సామర్థ్యాన్ని ఉపయోగకరంగా తీర్చిదిద్దడంలో నూతన సాంకేతికతను ప్రవేశపెట్టాలని ఆమె చెప్పారు. ఇరిగేషన్ శాఖ అధికారులు రిజర్వాయర్ల పనులు, నీటి సరఫరాపై నివేదికలను సమర్పించారు. సాగునీటి సమస్యల పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నీటి పంపిణీలో ఏదైనా సమస్య ఉంటే వాటిని త్వరగా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఈ సమీక్ష రైతుల సమస్యలను అర్థం చేసుకుని, వాటికి పరిష్కారం చూపడంలో కీలక మైలురాయిగా నిలిచింది. శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి . మార్గదర్శకతతో రాబోయే కాలంలో పాలకుర్తి నియోజకవర్గం సాగునీటి కేటాయింపుల్లో అనుకూల మార్పులు చోటు చేసుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఈఈ లు, డిఈ లు, ఏఈ లు, సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# టిమ్స్ ఆస్పత్రి పనులు పరిశీలన

(మొదటిపేజీ తరువాయి..)

కూడా పర్యవేక్షిస్తున్నారని ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడానికి కట్టుబడి ఉందని వారికి కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడానికి టిమ్స్ హాస్పిటల్ ఏర్పాటు చేస్తుంద ని మంత్రి కోమటిరెడ్డి వివరించారు. ఈ హాస్పిటల్ నిర్మాణం పూర్తయి ప్రారంభమైతే నగరంలోని ప్రజలకే కాకుండా చుట్టుపక్కల ఉన్న పలు జిల్లాల ప్రజలకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ హాస్పిటల్ లో అన్ని విభాగాలకు చెందిన అత్యాధునికమైన చికిత్స అందుబాటులో ఉంటుందని ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుతాయని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, కిమ్స్ హాస్పిటల్ మోడల్ అధికారి రాజారావు, పలు శాఖల ప్రభుత్వ అధికారులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐదు రోజులు అప్రమత్తంగా ఉండండి

**• రాష్ట్ర ప్రజలకు ఐఎండీ వార్నింగ్!**

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 7:**

రాష్ట్ర వ్యాప్తంగా చలి తీవ్రత పెరుగుతున్నది. ఉత్తరాది జిల్లాల్లో పొగమంచు విపరీతంగా కురుస్తున్నది. రాబోయే ఐదు రోజులు ఇవే పరిస్థితులు కొనసాగుతాయని ఐఎండీ పేర్కొన్నది. జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 5 డిగ్రీల వరకు, హైదరాబాద్ సహా ఇతర ప్రాంతాల్లో 7-9 డిగ్రీల వరకు తగ్గే అవకాశం ఉన్నట్టు వాతావరణ నిపుణులు చెబుతున్నారు.

మంగళవారం సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో కనిష్ఠంగా 9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణీలో 9.6, మిగతా జిల్లాల్లో 15 డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు రికార్డు అయినట్టు వాతావరణ శాఖ వెల్లడించింది. దీంతో సంగారెడ్డి, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలకు ఆరెంజ్, మిగితా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశామని అధికారులు తెలిపారు. ఇక, హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో 11.6 నుంచి 15 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కాగా, చలితీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, దీర్ఘకాలిక రోగాల తో బాధపడేవారు జాగ్రత్తలు పాటించాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## అటకెక్కిన బేబీకేర్ సెంటర్ల ఏర్పాటు!

హైదరాబాద్, జనవరి 7 (నమస్తే తెలంగాణ) : దేశవ్యాప్తంగా వర్కింగ్ ఉమెన్స్ పిల్లల సంరక్షణకు బేబీకేర్ సెంటర్లు ఏర్పాటుచేయాల్సి ఉన్నది. ముఖ్యంగా కుటుంబ పోషణ కోసం పనికి వెళ్లేవారి పిల్లల సంరక్షణకు వీటిని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. అందుకు సంబంధించి మార్గదర్శకాలు జారీ చేసింది. ఇందులో భాగంగా తెలంగాణలో మొత్తం 33 శిశు సంరక్షణ సెంటర్ల ఏర్పాటు కోసం నిధులూ విడుదల చేసింది.

ప్రస్తుతం ఈ నిధులు ఆర్థికశాఖ వద్దే ఉన్నట్టు అధికారులు చెప్తున్నారు. సెంటర్ల ఏర్పాటుపై కేంద్రం ఆదేశాలు ఇచ్చి ఏడాది దాటినా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం వాటి ఏర్పాటులో నిర్లక్ష్యం వహిస్తున్నదనే ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా ఈ సెంటర్లలో ముందుగానే టీచర్లు, ఆయాల నియామకం జరగాల్సి ఉంది. కానీ, వారికిచ్చే వేతనాలు తక్కువగా ఉండడంతో ఎవరూ ముందుకురాని పరిస్థితి. సంబంధిత అధికారులు మాత్రం నెలరోజుల్లో వీటిని ఏర్పాటుచేసే అవకాశాలు ఉన్నాయని చెప్తున్నారు. ఇన్ని సమస్యల మధ్య ఈ పథకం ముందుకెళ్తుందా? లేక అటకెక్కిస్తారా? అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వర్కింగ్ ఉమెన్స్ మాత్రం ఇప్పటికైనా ఈ సెంటర్లను ఏర్పాటుచేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.



# మిర్చి కొనుగోళ్లకు పకడ్బందీ చర్యలు

**- అధికారులతో సమీక్షలో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి**

**మామిళ్లగూడెం, (నేటి ఫోకస్‌న్యూస్) జనవరి 7:**

మార్కెట్‌లో మిర్చి కొనుగోళ్లకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మిర్చి సీజన్ కార్యకలాపాలు, హెూంగార్డ్స్ కేటాయింపు, మిర్చి రేటు హెచ్చు తగ్గులు, ఫైరింజన్ ఏర్పాటు, యార్డులో సౌకర్యాలు తదితర అంశాలపై మిర్చి ట్రేడర్లు, కోల్డ్ స్టోరేజీ యాజమాన్యం, పోలీస్, అగ్నిమాపక, మున్సిపల్, మార్కెటింగ్, వ్యవసాయ శాఖ అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో మంగళవారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో రైతులు 59 వేల ఎకరాల్లో మిర్చి పంట సాగు చేశారని, లక్షా 18 వేల మెట్రిక్ టన్నుల దిగుబడి రావచ్చనే అంచనా ఉందన్నారు. మిర్చి యార్డుకు ఖమ్మం జిల్లాతోపాటు సూర్యాపేట, నల్లగొండ, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల నుంచి పంట విక్రయానికి వచ్చే అవకాశం ఉందన్నారు.

పంట విక్రయానికి తీసుకొచ్చే రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని, యార్డులో సీసీ కెమెరాలు, టాయిలెట్స్, బయోమెట్రిక్ సిస్టం, మిర్చి గ్రేడింగ్ యంత్రాల వంటి వసతులు కల్పించాలని ఆదేశించారు. మిర్చి సీజన్‌లో మరో 20 మంది అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని, భద్రత కోసం 20 మంది హెూంగార్డులను కేటాయించాలని సూచించారు. మార్కెట్‌లో అగ్నిమాపక వాహనాలు అందుబాటులో ఉంచాలని, పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఏ.అలీం, ఏసీపీ యూఎస్.రాజు, నగర పాలక సంస్థ సహాయ కమిషనర్ షఫీవుల్లా, అగ్నిమాపక అధికారి అజయ్‌కుమార్, మార్కెట్ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, వ్యాపారులు పాల్గొన్నారు.



# లక్ష డప్పులు, వెయ్యి గొంతుకల సభను జయప్రదం చేద్దాం

(మొదటిపేజీ తరువాయి..)

కోర్టులు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కులసంఘాలు, యావత్తు సమాజం ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇచ్చినా కొంత మంది స్వార్థ పరశక్తులు అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. అంతకు ముందు గాయకులు ఏపూరి సోమన్న, ఎన్.వై అశోక్ ఆలపించిన పాటలు సభికులను ఉర్రూతలూగించాయి. ప్రతి ఇంటి మాదిగ బిడ్డ ఇంటికొక డప్పు పాల్గొనాలని. ఇంట్లో ఉన్న మాదిగ బయటికి కదలిరా మాదిగ అని నినాదాన్ని బలంగా చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్పొరేటర్ కుర్మా లక్ష్మీపతి, రాంబాబు, బొడ్డు మహేష్, కుర్మ మహేందర్, దేవేందర్, విజయ్ శంకర్, మాచర్ల ప్రభాకర్, శంకర్, రవి, రాపాక అశోక్, పి. చంద్రశేఖర్, స్థానిక మాదిగలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

## ఎస్ టీ యూ క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే




తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)జనవరి 07

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎస్టీయూ నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలను సంఘ జిల్లా అధ్యక్షుడు కొరివి సుధాకరా చారి తో కలిసి స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... సర్కారు పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం అంకితభావంతో కృషి చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి ఉపాధ్యాయులు అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో వేతనాలు ఆలస్యం అయ్యేవని, కాంగ్రెస్ అధికారం చేపట్టాక ప్రతి నెల ఒకటవ తేదీనే వేతనాలు అందిస్తున్నామని గుర్తు చేశారు. ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన ఎస్టీయూ నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలను చూసి ఎమ్మెల్యే ముగ్ధులయ్యారు.ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు కొరివి సుధాకరాచారి మాట్లాడుతూ .... ఉద్యోగులకు 317 జీవోతో తలెత్తిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. సిపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బకాయిలు, డీఏలు విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి జి యాకూబ్ రెడ్డి, ఉపాధ్యక్షులు టి. చంద్ర ప్రకాష్, కార్యదర్శులు డి. చంద్రమౌళి, సిహెచ్ ప్రభాకర్ రావు, నాయకులు పాల్గొన్నారు.



# కంచన్ పల్లి గ్రామం హనుమాన్ మందిరంలో మెదక్ ఎంపీ ప్రత్యేక పూజ

ఫోకస్ న్యూస్ ( కౌడిపల్లి) జనవరి : 7

మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని కంచన్ పల్లి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు మెదక్ ఎంపీ రావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంచన్ పల్లి గ్రామం హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అక్కడ ఉన్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిసరాలను పరిశీలించి అక్కడి సమస్యలను నేరుగా విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. పాఠశాల సమస్యలను పరిశీలిస్తారని కావలసిన సదుపాయాలను కల్పిస్తాను హామీ ఇచ్చారు మరియు ఆ గ్రామానికి చెందిన పట్లూరి బాలకిషన్ అమెరికాలో స్థిరపడిచారు సొంత గ్రామమైన కంచన్ పల్లి గ్రామానికి చుట్టుపక్కల ప్రాంతాలకు ఎన్నో దేవాలయాలకు విరాళాలు అందజేస్తూ దైవ మార్గంలో వారు వెళ్లిన ఎంతో శుభ పరిణామం అని కొనియాడారు వారు సొంత గ్రామానికి అనేక సేవలు చేయడానికి బాలకిషన్ కి రుణపడి ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా విద్యాధికారి రాధాకృష్ణన్, ప్రిన్సిపల్ బుచ్చిరెడ్డి, గ్రామ పెద్దలు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 1.38 లక్షల విలువగల బెల్లం, 50 కేజీల అలం పట్టివేత



## 630 కేజీల బెల్లం, 50 కేజీల అలం స్వాధీనం

## కారు, ఒక వ్యక్తి అరెస్టు

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ జనవరి 7

నాటుసారా తయారీ కోసం హైదరాబాద్ నుంచి ఉప్పునూతల మండలం దేవదారికుంట గ్రామానికి కారులో బెల్లం తరలివెలుతుందానే సమాచారం మేరకు అచ్చంపేట ఎక్సైజ్ స్టేషన్ ఎస్హెచ్ఓ సూర కృష్ణ బృందం కలిసి అచ్చంపేట్ హాజీపూర్ ప్రాంతంలో మంగళవారం మాటు వేసి కారును పట్టుకున్నారు.

కారులో తనిఖీలు నిర్వహించగా 21 బ్యాగుల బెల్లం సంచులు కనిపించాయి. ఒక్కొక్క బెల్లం బ్యాగులో 30 కేజీల బెల్లం ఉంటుంది. మొత్తం గా 680 కేజీల బెల్లం,బెల్లంతోపాటు 50 కేజీల అలం, 10 లీటర్ల నాటుసారా లభించింది. శివ అనే వ్యక్తి తన మారుతి 800 అనే కారులో బెల్లం, అలంను తీసుక వెలుతున్నట్లు అంగీకరించాడు.పట్టుకున్న బెల్లం, అలం, కారుతో కలిపి రూ. 1.38 విలువ ఉంటుందాని అంచనావేశారు.బెల్లం కారును పట్టుకున్న టీమ్‌లో ఎస్హెచ్ఓతోపాటు ఎస్సై సతీష్, కానిస్టేబుళ్లు అంజనేయులు, బాలయ్య, నవీన్, బందీలాల్‌లు ఉన్నారు.బెల్లం కారును పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి, ఎక్సైజ్ సూపరిండెంట్ డి.గాయత్రీ అభినందించారు.

## బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయం పైన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు దాడిని తీవ్రంగా ఖండించిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ జనవరి 7



అమ్రాబాద్ మండల కేంద్రంలో బిజెపి మండల సమావేశంలో మాట్లాడిన బిజెపి నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు గారు మాట్లాడుతూ తెలంగాణ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయం పైన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు గూండాలు, రౌడీల్లాగా వ్యవహరిస్తూ.. రాళ్లతో, కర్రలతో చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇది పిరికిపిందల చర్య. ఇలాంటి దుర్మార్గమైన రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ అయిన కాంగ్రెస్ పార్టీ తన తీరును మార్చుకోకపోతే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరిస్తున్నాం.

పోలీసుల సమక్షంలోనే కాంగ్రెస్ కార్యకర్తలు రాష్ట్ర బీజేపీ ఆఫీస్ గేటు వద్ద దాడికి పాల్పడటం దుర్మార్గం. బీజేపీ కార్యాలయం ముందు వరకు చేరుకుని రాళ్లు, కర్రలతో కాంగ్రెస్ గూండాలు పోలీసుల సమక్షంలో, పోలీసులతో కలిసి వచ్చి ఆఫీస్ పైన, బీజేపీ కార్యకర్తలపైన దాడులు చేస్తుంటే పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారు

ఇలాంటి దాడులను ఆపకపోతే.. ఆ తర్వాత తలెత్తే పరిస్థితులకు సిద్ధంగా ఉండాలని . భవిష్యత్తులో జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి అమ్రాబాద్ మండల అధ్యక్షులు గోలి రాజు బిజెపి సీనియర్ నాయకులు గెలిజాల చంద్రయ్య

# శ్రీ వైకుంటపురం శ్రీవారి రథయాత్రలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి అంజిరెడ్డి

ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ బామని రఘుపతి) జనవరి :7

సంగారెడ్డి చౌరస్తా నుండి ప్రారంభమైన శ్రీ వైకుంటపురం కలియుగ దైవం మహాలక్ష్మి గోదాదేవి సమేత విరాట్ వెంకటేశ్వర స్వామి అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న శ్రీవారి రథయాత్ర లో బిజెపి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి అంజి రెడ్డి పాల్గొనడం జరిగింది. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది వైకుంటపురం అర్చకులు శ్రీమాన్ వరదాచార్యులు తీర్థ ప్రసాదాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ద్వారకా రవి కసినివాసు జిల్లా కార్యాలయ కార్యదర్శి దోమల విజయకుమార్ పురం సంతోష్ సురేందర్ యశ్వంత్ పాల్గొన్నారు



# దివ్యాంగుల విద్యార్థులకు క్రీడలు



## ఎదుగుదల వికాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయి

### గెలుపు పొందిన విద్యార్థులతో పాటు పాల్గొన్న క్రీడాకారులకు బహుమతులు

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జనవరి 07:**

దివ్యాంగుల బుద్ధిమాన్యత మానసిక వికలాంగుల పిల్లలు వారి ఎదుగుదల, వికాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని, బోయిన్ పల్లి ఎన్.ఐ.ఎం.హెచ్ ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ గణేష్



శేరేగర్ అన్నారు. ఎన్.ఐ.ఎం.హెచ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో, యంగ్ ఇండియా సంస్థ సహకారంతో మానసిక వికలాంగుల పిల్లలకు వివిధ రకాల క్రీడలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గణేష్ మాట్లాడుతూ... మానసిక వికలాంగుల పిల్లలను ఇంటికి, హాస్టల్ కు పరిమితం కాకుండా, వారి ఎదుగుదల వికాసానికి క్రీడలు ఆడితే సూర్యకిరణాల వలన మానసిక వికలాంగులు, వికలాంగత్వాన్ని జయించగలుగుతారని అన్నారు. హైదరాబాదులోని వివిధ ప్రాంతాల నుండి 1500 వందల మంది దివ్యాంగుల విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు. 45 రకాల గేమ్స్ నిర్వహించి, ప్రథమ, ద్వితీయ బహుమతులతో పాటు, పాల్గొన్న ప్రతి విద్యార్థికి బహుమతులను అందించారు. క్రీడలకు హాజరైన ప్రతి దివ్యాంగుల పాఠశాల విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేసి, టిఏ, డిఏ లను అందించి అభినందించారు. గత నవంబర్ 14న చిల్డ్రన్స్ డే పురస్కరించుకొని, మానసిక వికలాంగుల పిల్లలకు వివిధ రకాల క్రీడలను నిర్వహించడం జరిగిందని, భవిష్యత్తులో దివ్యాంగుల పిల్లల కోసం వారి ఎదుగుదల వికాసం కోసం మరెన్నో క్రీడలను ఏర్పాటు చేసి వారిని ప్రోత్సహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో యంగ్ ఇండియా సభ్యులు ఆశిష్ కుమార్, సోమయ్య డాక్టర్ సుభాష్, నరసింహ సందీఫా అల్లం ఖాన్, పద్మ, నిర్మల కుమారి, లక్ష్మి, స్వప్నలత, స్పెషల్ టీచర్స్, లెక్చరర్స్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## భాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం అందజేత

### -కాంగ్రెస్ నాయకులు గట్టు యాదవ్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ :**

పెద్దమందడి మండలం జగత్ పల్లి గ్రామానికి చెందిన ఎరుకలి తిరుపతయ్య ప్రమాదవశాత్తు వాగులో పడి సోమవారం మృతి చెందాడు. బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయాలని గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టు యాదవ్ ఎమ్మెల్యే మేఘారెడ్డికి విజ్ఞప్తి చేశారు. గట్టు యాదవ్ విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే మేఘారెడ్డి వెంటనే స్పందిస్తూ అంత్యక్రియల నిమిత్తం ఐదు వేలు ఆర్థిక సాయం అందజేశారు. అలాగే బాధిత కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. మేఘన్న అభయహస్తం కింద పంపిన ఐదువేలను మంగళవారం గట్టు యాదవ్ తో పాటు యాదవ్ గ్రామ కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబానికి నగదు అందజేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెగా రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో శేషు యాదవ్ రాములు పర్వతాలు చంద్రయ్య నరేష్ మహేష్ బాలయ్య బాలకృష్ణన్న బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ లోని బుద్ధావనం, ఆర్కియోలాజికల్ మ్యూజియం నాగార్జున కొండను సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ జనవరి 7**

అచ్చంపేట నియోజకవర్గం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే దిశలో భాగంగా, అచ్చంపేట నియోజకవర్గం ఆధ్యాత్మిక పర్యట కేంద్రంగా మారుస్తామని ఉద్దేశంతో అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ నాగార్జునసాగర్ లోని ఉన్నటువంటి పలు పర్యటక కేంద్రాలలో భాగంగా నాగార్జునసాగర్ హిల్ కాలనీలో ఉన్న బుద్ధావనంలోని బుద్ధుని పాదాలు, జ్ఞాన మందిరమును ఎమ్మెల్యే డాక్టర్ చెక్కుడు వంశీకృష్ణ సందర్శించారు. నాగార్జునసాగర్ లోని బుధవారం ప్రాజెక్టు గురించి టూరిజం శాఖ అధికారులతో కలిసి సందర్శించి ప్రాజెక్టు ద్వారా టూరిజం ప్రమోషన్ అభివృద్ధి మొదలైన అంశాలపై చర్చించారు అదేవిధంగా బుద్ధ టూరిజం సర్క్యులేట్లో తెలంగాణలోని బుద్ధావనమును అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామన్నారు బుద్ధుడి సమగ్ర జీవిత చరిత్రను ఒకే ప్రదేశంలో ఆవిష్కరించేలా



నాగార్జునసాగర్ లో ప్రసిద్ధి బుద్ధ క్షేత్రాన్ని గొప్పగా నిర్మించాలని కొనియాడారు యావత్ భారతదేశంతో పాటు ప్రపంచానికే బుద్ధ వారసత్వం, సంస్కృతిని చాటి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు, అదేవిధంగా ప్రపంచంలోనే రెండో ఆర్కియాలజికల్ ఐలాండ్ మ్యూజియంను సందర్శించి మ్యూజియం క్యూరేటర్ కమలహాసన్ ఎమ్మెల్యేను ఘనంగా స్వాగతం పలకడం జరిగినది అనంతరం మ్యూజియంలోనే బుద్ధ శిల్పం శాసనాలు పురాణ వస్తువుల గురించి ఇక్ష్వాకుల కాలంలోనే శ్రీ పర్వతం విజయపురిగా పిలువబడి నాగార్జున కొండ చరిత్ర విశేషాలు తెలుసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, కాంగ్రెస్ పార్టీ బల్మూరు మండల అధ్యక్షులు వెంకటయ్య అయ్యప్ప స్వాములు



తదితరులు పాల్గొన్నారు.